<u>ప్రత్యేక సర్వ సభ్య సమావేశపు నోటీసు</u>

దీ.28-07-2021 బుధవారం ఉదయం గం.10.30 ని.లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు నూతన ఆస్థిపన్ను విధింపుపై ప్రత్యేక సర్వ సభ్య సమావేశము ఏర్పాటు చేయటమైనది. కావున, సదరు సమావేశమునకు అందరు సభ్యులను హాజరు కావలసినదిగా కోరడమైనది. చర్చనీయాంశము ఇందుతో జత చేయడమైనది.

నగరపాలక సంస్థ కార్యాలయము, — సెక్రటరీ,
విజయవాడ, తేది.19-07-2021. — విజయవాడ నగరపాలక సంస్థ.

టు:

అందరు వార్డు మెంబర్లకు
మరియు ఎక్స్-అఫీషియో మెంబర్లకు,
గౌరవ మేయరు గారికి,
డిప్యూటీ మేయరు గారికి.

నకలు: అందరు సూపరింటెండెంట్లకు,
,, అందరు శాఖాధిపతులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ గారికి,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, కమీషనరు, ఐలా, జవహర్ ఆటోనగర్ గేటు వద్ద, పటమట, విజయవాడ వారికి.
,, కమీషనరు గారి టేబులునకు,
,, నోటీసు బోర్డునకు.

ఎజెండా

1/426: కమీషనర్ & డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి సర్క్యులర్ ఆర్.ఓ.సి. నెం.14034/43/2020-Ksec, తేది.08.12.2020 నందు కమ్యూనికేట్ చేసిన అంశమును ఈ క్రింది విధముగా తెలియజేయడమైనది.

కేంద్ర ప్రభుత్వము వారు Fiscal Responsibility and Budget Management – ఎఫ్. ఆర్. బి.ఎం లో భాగంగా జారీ చేసిన మార్గదర్శకాల నేపధ్యంలో, 15 వ ఆర్థిక సంఘ నిధులు మంజూరు కొరకు అర్హత సాధించుటకు నిర్దేశించిన సంస్కరణలు అమలు చేయవలసిన ఆవశ్యకత దృష్ట్యా మరియు వివిధ నగర పాలక సంస్థలలో విధిస్తున్న ఆస్థి పన్ను, అదే స్థాయి గల వేరొక నగర పాలక సంస్థలో విధిస్తున్న ఆస్థిపన్నుల మధ్య వ్యత్యాసమునకు తావు లేకుండా సమతౌల్యతను సాధించుటకు రాష్ట్రములోని వివిధ పట్టణ స్థానిక సంస్థలు అమలు చేయుచున్న ఆస్థిపన్ను విధింపు విధానములో సంస్కరణలు చేయుచు రాష్ట్ర ప్రభుత్వం వారు తేది. 23-11-2020 న అంధ్రప్రదేశ్ గెజిట్ నందు ప్రకటించిన ఆర్డినెన్సు నెం.16/2020 మరియు తేది. 24-11-2020 న జారీ చేసిన జి.ఓ.యం.యస్.నెం. 198 లోని "ఆస్థిపన్ను విధింపు నియమాలు-2020 లను కౌన్సిల్ వారి దృష్టికి తీసుకురావడమైనది.

ఆర్డినెన్సు నెం.16/2020, తేది.23-11-2020 మరియుజి.ఓ.యం.యస్.నెం. 198 తేది.24-11-2020 లోని ముఖ్యాంశములు మరియు తీసుకొనవలసిన చర్యలు:

I. **ఇంటి పన్ను:**

1. ప్రస్తుతం భవనముల "సాంవత్సరిక అద్దె విలువ" (ఏ.ఆర్.వి) ప్రాతిపదికగా విధిస్తున్న పన్ను విధానమునకు బదులుగా భవనములు మరియు వాటి స్థలముల "మూలధన విలువ" ఆధారముగా ఆస్థిపన్ను విధించబడును.
2. 'మూలధన విలువ' (క్యాపిటల్ వేల్యూ) అనగా, రిజిస్ట్రేషన్ నిమిత్తము స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ శాఖ వారిచే నిర్ణయించే విలువ అని అర్థము". పన్ను విధించుటకు దీనినే "మార్గదర్శ విలువ" (గైడ్ లైన్ వేల్యూ) గా పరిగణించబడును.
3. సదరు భవనము మరియు భవనము క్రింద ఉన్న స్థల విస్తీర్ణముల మూలధన విలువల మొత్తం పై సంవత్సరమునకు పన్ను విధించవలెను.
4. ఆస్థి (భవనము మరియు స్థలము) పన్ను విధించుటకు గాను – ఆస్థి యొక్క మొత్తం మూలధనముపై ఎంత శాతం పన్ను విధించవలసియున్నది అను విషయం సదరు కౌన్సిల్ వారు నిర్ణయించుకొనవలసియున్నది. మరియు అట్టి శాతం, నివాస భవనములకు మరియు నివాసేతర భవనములకు వేరు వేరుగా నిర్ణయించుకొనవలసియున్నది.
5. నివాస మరియు నివాసేతర భవనములకు విధించవలసియున్న పన్ను శాతం నిర్ణయించుకొనుటకు గాను, చట్టంలో సూచించిన పరిధి (రేంజ్) లో ఒక నిర్దిష్ట శాతం నివాసభవనములకు మరియు ఒక నిర్దిష్ట శాతం నివాసేతర భవనములకు వేరు వేరుగా నిర్ణయించవలసియున్నది.
6. నిర్ణయించదగు పన్ను శాతం పరిధి, నివాస భవనములకు 0.10% నుండి 0.50% మరియు నివాసేతర భవనములకు 0.20% నుండి 2.00%2021-22 నుండి అమలుచేయుటకు.

7. మరియు అట్లు నిర్ణయించబడిన పన్ను శాతంలో సాధారణ పన్ను కాంపొనెంట్ నిమిత్తము యాభై శాతము ఉండవలెను. మిగిలిన శాతములో వాటర్, డ్రైనేజి, లైటింగ్ మరియు కన్జర్వేన్సి కాంపోనేంట్ లకు కేటాయించవలెను.
8. పైన పేర్కొన్న పన్ను విధింపు నియమాల ప్రకారం పన్ను శాతం అంతిమముగా నిర్ణయించుటకు ముందుగా ప్రతిపాదిత పన్ను శాతముపై కౌన్సిల్ తీర్మానము చేసి, అట్టి ప్రతిపాదన తీర్మానమును ఏ.పి. స్టేట్ ప్రాపర్టీ టాక్స్ బోర్డ్ వారికి నివేదించి, బోర్డ్ నుండి వచ్చిన తదుపరి డ్రాఫ్ట్ నోటిఫికేషన్ జారీ చేయవలసియున్నది.
9. డ్రాఫ్ట్ నోటిఫికేషన్ పై వచ్చిన అభ్యంతరాలను క్రోడీకరించి, వాటిపై కమీషనర్ సిఫారసుతో సహా తిరిగి కౌన్సిల్ వారికి తెలియజేయవలెను.
10. తదుపరి పన్ను శాతములను నిర్ణయిస్తు అంతిమంగా తీర్మానం చేయవలెను.

II. **<u>ఖాళీ స్థలం పన్ను:</u>**

1. ఖాళీ స్థలములకు పన్ను విధించుటకు వాటి 'మూలధన విలువ' పై 0.50% పన్ను విధించబడును.
2. ఖాళీ స్థలములో చెత్త, వ్యర్థపదార్థాలు ఉండి, అనారోగ్య పరిస్థితుల నెలకొనియున్నట్లయితే అదనముగా 0.25% పెనాల్టీ విధించబడును.

III. **<u>లైబ్రరి సెస్:</u>**

ఇంటిపన్ను మరియు ఖాళీ స్థలం పన్ను మొత్తంపై 8% లైబ్రరీ సెస్ విధించవలెను.

IV. 2021-2022 ఆర్థిక సంవత్సరం నుండి అనగా ది. 01-04-2021 నుండి ఈ విధానము అమలు చేయవలసి ఉన్నది.

పైన వివరించిన పరిస్థితుల దృష్ట్యా, విజయవాడ నగరపాలక సంస్థలో 1,90,628అసెస్మెంట్ లను సర్వే నిర్వహించుట మైనది. సదరు సర్వే లో ప్రస్తుతం ఉన్న పన్ను మొత్తం, మూలధన విలువ లపై లెక్కించగా, పన్ను శాతము నివాస భవనములకు కనిష్టంగా 0.0008%, గరిష్టంగా 0.8327%, సగటున 0.0597% మరియు నివాసేతర భవనములకు కనిష్టంగా 0.0003%, గరిష్టంగా1.9773%, సగటున 0.1621% గా ఉన్నది.

కావున నివాస భవనములు మరియు నివాసేతర భవనములపై విధించదగు ప్రతిపాదిత పన్ను శాతము లను నిర్ణయించుటకు మరియు అట్లు నిర్ణయించిన పన్ను శాతంలో సాధారణ పన్ను కాంపొనెంట్ నిమిత్తం 50% పోను మిగిలిన 50% లో వాటర్, డ్రైనేజి, లైటింగ్ మరియు కన్సర్వేన్సి కాంపొనెంట్ లకు కేటాయింపులు చేయుటకు గౌరవ కౌన్సిల్ వారు ఆమోదించియున్నారు.

అంశములోని విషయములను పరిశీలించిన మీదట ప్రతిపాదిత పన్ను శాతములు మరియు పన్నులోని కాంపోనేంట్లకు కేటాయించు శాతములను ఈ క్రింది విధముగా నిర్ణయిస్తూ అట్టి పన్ను శాతం వర్తింపజేయడం వల్ల వచ్చు పన్ను మొత్తంపై 8% లైబ్రరీసెస్ విధించుటకు ఆమోదిస్తూ తదుపరి చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించియున్నారు.

	ఇంటి పన్ను శాతము (సంవత్సరమునకు)		ఖాళీ స్థలం పై పన్ను శాతము: 0.50% (మూలధన విలువ మీద సంవత్సరమునకు)
	నివాసభవనములపై పన్ను శాతము 0.15%	నివాసేతర భవనములపై పన్ను శాతము 0.30%	
1.సాధారణ పన్ను శాతము	0.075%	0.15%	0.250%
2.నీటి పన్ను శాతము	0.006%	0.01%	0.080%
3.డ్రైనేజి పన్ను శాతము	0.027%	0.06%	0.080%
4.లైటింగ్ పన్ను శాతము	0.018%	0.03%	0.045%
5.కన్సర్వెన్సీ పన్ను శాతము	0.024%	0.05%	0.045%
మొత్తం పన్ను శాతము	**0.15%**	**0.30%**	**0.50%**

కావున పైన తెలిపిన ప్రత్యేక అధికారి వారి తీర్మానం నెం.104: తేది: 03.02.2021 న ఆమోదించిన తీర్మానం ప్రకారం 05.06.2021 తేది నాడు కృష్ణా జిల్లా, విజయవాడ ఎడిషన్ తెలుగు దిన పత్రికలు సాక్షి మరియు ఈనాడు పేపరు లో తేది. 05.06.2021 నాడు డ్రాఫ్టు (ముసాయిదా) నోటిఫికేషన్ జారీ చేయడం జరిగినది. ఈ నోటిఫికేషన్ ప్రకారం 05.07.2021 వ తేది వరకు విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలోని ప్రజలకు ఏమైనా అభ్యంతరములు,సూచనలు, సలహాలు ఉన్నచో విజయవాడ నగర పాలక సంస్థ కార్యాలయమునకు అందజేయవలసినదిగా కోరడమైనది. సదరు నోటిఫికేషన్ పై 3,085 అభ్యంతరములు/సూచనలు వచ్చి యున్నవి.

వివిధ రాజకీయ పార్టీలు అనగా భారతీయ జనతా పార్టీ, ఎ.పి. కాంగ్రెస్ కమిటీ, తెలుగు దేశం పార్టీ , భారత కమ్యూనిస్ట్ పార్టీ, భారత కమ్యూనిస్ట్(మార్క్సిస్టు)పార్టీ వారు, వివిధ రేట్ పేయర్స్ అసోసియేషన్స్ వారు, పౌర సంక్షేమ సంఘం మరియు ప్రజలు వ్యక్తిగతముగా సదరు జి.ఓ.యం.యస్.నెం.196,197 & 198 లను అభ్యంతరములు వ్యక్త పరుచుచూ ప్రస్తుతము ఉన్న కరోన పరిస్తితుల దృష్ట్యా రద్దు చేయవలసినదిగా ఈ క్రింది విధముగా కోరియున్నారు.

వ. నెం. (నుండి-వరకు)	కేటగిరి	అభ్యంతరములు / సూచనలు	అభ్యంతరముల సంఖ్య
01-2667	**కేటగిరి**-1	జి.ఓ.నెంబర్లు 196,197,198 లను రద్దు చేయవలసినదిగా కోరి యున్నారు.	2667
2668-2740	**కేటగిరి**-2	04-06-2021 తేదీన విడుదల చేసిన ఆస్తి పన్ను ముసాయిదా నోటిఫికేషన్ పై అభ్యంతరం తెలియ చేస్తూ, భవనములు వాటిస్థలముల మూలధన విలువల మార్పు పై చట్ట సవరణలను రద్దు పరచాలని కోరియున్నారు.	73
2741-2744	**కేటగిరి**-3	స్పెషల్ ఆఫీసరు కాలములో చేసిన కౌన్సిల్ తీర్మానమునునుసరించిడ్రాఫ్ట్ నోటిఫికేషన్, ది.04-06-2021న విడుదల చేయడం చట్టంనకు విరుద్దం.మరియు కౌన్సిల్ సమావేశంను వెంటనే ఏర్పాటుచేయవలసినదిగా కోరుచున్నాను.	4

2745	**కేటగిరి-4**	Drainage, మంచినీటి చార్జీలు పెంచుతూ జి.ఓ.196, 197 జారీచేసారు.చెత్త సేకరణకు యూజర్చార్జీలు వసూలు చేయటానికి క్రొత్తగా Sec.491(A) చేర్చారు.ఆస్తిపన్నును పెంచటంతో పాటు పౌరసేవలకు అయ్యేఖర్చును ప్రజల నుండి రాబట్టడం, పౌరసేవలను వ్యాపారీకరణ చేయటమే అవుతుంది.ఆస్థిపన్నులోనే కన్సర్వేన్సి, మంచినీరు, లైటింగ్, డ్రైనేజి పన్నులు కలసి వున్నాయి.కనుక ప్రతిసేవకు విడిగా పన్ను వసూలు చేయడం న్యాయబద్ధం కాదు. 04-06-2021 తేదిన విడుదల చేసిన ఆస్తిపన్ను ముసాయిదా నోటిఫికేషన్ పై అభ్యంతరం తెలియ చేస్తూ, చట్ట సవరణలను 196, 197, 198 జి.ఓ లను రద్దు పరచాలని కోరియున్నారు.	1
2746-2911	**కేటగిరి-5**	పాత పద్ధతి లోనే ఆస్తిపన్నును కొనసాగించండి మరియు క్యాపిటల్ వాల్యూకి పూర్తిగా వ్యతిరేకం. ఉపయోగ పద్దతి ప్రకారం అద్దె విలువ మరియు రేటబుల్ విలువపై ఆధారపడిన ఆస్తి పన్నును అనుసరించవలసిందిగా కోరియున్నారు.	166
2912-3082	**కేటగిరి-6**	కరోనా విపత్కర పరిస్థితుల దృష్ట్యా ఆర్థిక పరిస్థితి సరిగా లేనందునఅసలు పన్నులు పెంచవద్దు అని కోరుచున్నాను. ఇంటిపన్ను పెంపుదల జి.ఓ.198ను రద్దు చేయవలసినదిగా కోరుచూ, అద్దె విలువ ప్రాతిపదికన పన్నులు విధించవలసినదిగా కోరుచున్నాను.	171
3083	**కేటగిరి-7**	విద్యాసంస్థలను మరియు కళాశాలలను, నాన్ రెసిడెన్స్ కేటగిరి నుండితొలగించి వారికితగిన కేటగిరి ఇవ్వవలసినదిగా కోరటమైనది.	1
3084	**కేటగిరి-8**	భవనపు నిర్మాణ వయస్సును పరిగణించకపోవడం వల్ల పాత భవనాలకు ఏవిధమైన ఆదాయంలేకున్నను ఇప్పుడు నిర్ణయించబోయే ఆస్తిపన్ను విలువ ఆధారంగా పన్ను చెల్లించడం చాలాకష్టం. 196,197& 198 జి.ఓరద్దు చేయుటకు.	1
3085	**కేటగిరి-9**	ప్రస్తుత నోటిఫికేషన్ జి.ఓ.198లో పేర్కొన్న విధంగా పన్నును 15% విధిస్తూ మరియు 375చ.అ. లోపు వున్న ఇళ్ళకు రూ.50/- పన్ను విధించే అంశాలనునోటిఫికేషన్లో పొందు పరచలేదు.కనుక జారీ చేయబడిన నోటిఫికేషన్ జి.ఓ.నెం.198కువిరుద్దంగా వున్న ది.04-06-2021 తేదిన విడుదల చేసిన ఆస్తిపన్ను ముసాయిదా నోటిఫికేషన్ పై అభ్యంతరం తెలియ చేస్తూ, చట్ట సవరణలను 196, 197, 198 జి.ఓ లనురద్దు పరచాలని కోరియున్నారు.	1
అభ్యంతరముల మొత్తము			**3085**

<u>**కేటగిరి –1: జి.ఓ.నెంబర్లు 196,197,198 లను రద్దు చేయవలసినదిగా కోరి యున్నారు.**</u>

వ. సం ఖ్య	అభ్యంతరాలు/ సలహాలు/ సూచనలు దాఖలు చేసిన వారు	అభ్యంతరములు/సూచనలు	రిమార్కులు/సిఫారుసులు
1	1) శ్రీ గద్దె రామమోహనరావు, MLA, తూర్పు నియోజకవర్గం. 2) శ్రీమతిగద్దె అనురాధ, మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్, కృష్ణాజిల్లా. 3)శ్రీమతి దేవినేని అపర్ణ, 10వ డివిజన్ కార్పోరేటర్. 4) శ్రీ దోనేపూడి శంకర్, నగర కార్యదర్శి, భారత కమ్యూనిస్ట్ పార్టీ. 5) శ్రీ సి.ఎల్.కాంతారావు, ది. విజయవాడ రేట్ పేయర్స్ అసోసియేషన్. 6) భారతీయ కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్ట్), శ్రీ బోయి సత్యబాబు, 50 వ డివిజన్ కార్పోరేటర్ మరియు పౌర సంక్షేమ సంఘం. 7) శ్రీ గురునాధం, ఛైర్మన్, రాష్ట్ర లీగల్ సెల్ ఎ.పి. కాంగ్రెస్ కమిటీ. 8) శ్రీ చెన్నగిరి రామమోహన రావు, 32 వ డివిజన్ కార్పోరేటర్ మరియు ఇతరులు.	ఇంటిపన్ను లో నీటిపన్ను, డ్రైనేజీ పన్ను, కన్సర్వేన్సీ పన్ను, లైటింగ్ పన్ను లను కూడా వసూలు చేస్తుండగా, మరలా జి.ఓ.నెం. 196,197,198 ల ద్వారా కూడా ఎ)(1)చెత్తపన్ను (2)డ్రయినేజీ పన్నులను పెంచుటకు ప్రయత్నాలు జరుగుచున్నవి. బి)దశాబ్దాల నుండి యిప్పటివరకు వార్షిక అద్దె విలువ పన్ను విధానం మెరుగైనది అని పలు కమిటీలు సిఫార్సు చేసి యుండగా ఐదు రెట్లు పన్ను భారం వేసే విధంగా జి. ఓ . నెం. 198 తెచ్చారు. సి)ప్రస్తుత కరోనా విపత్కర పరిస్థితుల దృష్ట్యా చిన్నా భిన్న మైన పరిస్థితులలో ఎటువంటి పన్నులు పెంచవద్దని కోరియున్నారు. డి) ఇంటిలో కొంత భాగం అద్దెకు	నీటి సేవా పన్నులు, డ్రయినేజీ పన్నులు , కన్సర్వేన్సీ, లైటింగ్ అనేవి కేవలం వాటి యొక్క ఆస్థి పన్ను నందలి కాంపొనెంట్స్ మాత్రమే. ఎ) (1) ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము వారు సెక్షన్ 491A ప్రకారము సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ యూజర్ చార్జీలు విధించుటకు కార్పోరేషన్ కు అధికారం/అనుమతి కల్పించియున్నారు. (2) ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము జి.ఓ. ఏం.ఎస్.నెం.196, ది.23-11-2020 ద్వారా డ్రైనేజి యూజర్ చార్జీలు విధించుటకు విధి విధానాలు ఇచ్చియున్నారు. బి) 15వ ఆర్ధిక సంఘం సిఫార్సుల మేరకు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము వారు వివిధ రాష్ట్రాలలో ఆస్తి పన్ను అమలు తీరుపై ప్రత్యేక కమిటీలు నియమించి మూలధన ఆస్థిపై సమగ్ర అధ్యయనం తదుపరి, వారి సిఫార్సులమేరకు చట్ట సవరణ చేసి జి.ఓ.నెం.198 ద్వారావిధివిధానాలు ఖారారు చేసియున్నారు. సి) సదరు అంశము కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పరిదిలోనిది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్దేశాల ప్రకారము చర్యలు తీసుకోనబడుచున్నవి. డి) భవనాలను సొంతముగా వాడిన

		ఇచ్చినంత మాత్రముతో ఆస్తి విలువపై ప్రభావం ఉండదు. ఇ) పన్నులకు అద్దె విలువ ప్రభావం మాత్రమే వుంటుంది. మరియు జి.ఓ.నెం.198 రద్దు పరచవలసినదిగా కోరియున్నారు.	లేదా అద్దెకు ఇచ్చిన ప్రస్తుత పన్ను విధానములో ఏవిధమైన ప్రభావం ఉండదు. అందువలన పన్ను విధింపులో పారదర్శకత పెంపొందించబడును. ఇ) భవన నిర్మాణ వయస్సును క్యాపిటల్ వేల్యూ నిర్ణయించడములోనే రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారు పరిగణ లోనికి తీసుకొనుచున్నందున అదే ప్రభావం, క్యాపిటల్ వేల్యూ నిర్ణయించడములో కూడా ప్రభావం చూపిస్తుంది. కావున వారి అభ్యంతరములు సహేతకముగా లేనందున తిరస్కరించవచ్చును.

కేటగిరి -2: ది.04-06-2021 న విడుదలచేసిన ఆస్తిపన్ను ముసాయిదా నోటిఫికేషన్ పై అభ్యంతరం తెలియ చేస్తూ, భవనములు వాటిస్థలముల మూలధన విలువల మార్పుపై చట్ట సవరణలను రద్దు పరచాలని కోరియున్నారు.

1	శ్రీ బోయి సత్య బాబు, 50వ డివిజన్ కార్పొరేటర్.	ఎ) ది.04-06-2021నాటి మూలధన విలువ ఆధారిత పన్ను విధానం నిర్ణయిస్తూ చట్ట సవరణచేసే సందర్భంలో, ప్రజాభిప్రాయ సేకరణ జరగలేదు. ఎన్నికైన స్థానిక సంస్థల, కౌన్సిల్ అభిప్రాయాలు తీసుకొనలేదు. పై అంశములు చర్చించుట కొరకు కౌన్సిల్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయవలసినదిగా కోరియున్నారు.	ఎ) ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ కార్పొరేషన్ చట్టమునందలి Sec.197 ప్రకారము వివిధ పన్నులు విధించే వెసులుబాటువున్నది. అందులో 197 (1) (i) (a)ననుసరించి, భూములు మరియు భవనాలపై పన్ను విధించవలసి వున్నది. ఇదిగాక ఇతర పన్నులు విధించేటప్పుడు, ప్రభుత్వ అనుమతితో మాత్రమే కార్పొరేషన్ విధించవలసి వున్నది. పన్ను విధించే ప్రాతిపదికను మాత్రమే మార్పుచేస్తూ, చట్ట సవరణ చేయబడినది.తుది నోటిఫికేషన్ ఇచ్చుటకుముందుగా, జి.ఓ.ఎం.ఎస్.నెం.198 నందు పేర్కొనిన విధివిదానముల ప్రకారము మేరకుఅభ్యంతరములు అన్నియు ప్రత్యేక కౌన్సిల్ సమావేశము నందు

			వుంచబడుచున్నవి.
		బి) June – 2021 నాడు నోటిఫికేషన్ ఇచ్చి ఏప్రిల్ – 2021 నుండే అమలు చేయాలని కోరడం చట్ట విరుద్ధం. ఆర్థిక సంవత్సరం మధ్యలో పన్ను విధానాన్ని సవరించటం, పన్నులు పెంచటం న్యాయ సూత్రాలకు విరుద్ధం. కనుక ఈ నోటిఫికేషన్ చెల్లదు.	బి) జి.ఓ.ఏం.ఎస్.నెం.198, పేరా 13 ప్రకారము కమీషనర్ గారికి ప్రస్తుత అర్ధ సంవత్సరము కాకుండా, 5 అర్ధ సంవత్సరముల వెనుక నుండి పన్ను సవరించు అధికారము కల్పించియున్నారు. కావున వారి అభ్యంతరములు సహేతుకముగా లేనందున వాటిని తిరస్కరించవచ్చును.

<u>కేటగిరి –3: స్పెషల్ ఆఫీసరు కాలములో చేసిన కౌన్సిల్ తీర్మానముననుసరించిడ్రాఫ్ట్ నోటిఫికేషన్, ది.04-06-2021న విడుదల చేయడం చట్టంనకు విరుద్ధం.మరియు కౌన్సిల్ సమావేశంను వెంటనే ఏర్పాటుచేయవలసినదిగా కోరుచున్నాను.</u>

1	శ్రీ బోయి సత్య బాబు, 50వ డివిజన్ కార్పోరేటర్, సి.పి.ఎం. పార్టీ మరియు ఇతరులు.	పన్ను భారం తీవ్రంగా ఉన్నందున ఈ చట్ట సవరణలో ఇవ్వబడిన నోటిఫికేషన్ ను వ్యతిరేకిస్తున్నాం. ప్రస్తుతం ఎన్నికైన కౌన్సిల్ వున్నప్పటికీ, గతంలో స్పెషల్ ఆఫీసరు పాలన కాలంలో చేయబడిన తీర్మానానికి అనుగుణంగా నోటిఫికేషన్ ఇవ్వటం చట్ట విరుద్ధం.	స్పెషల్ ఆఫీసరు కాలములో చేసిన తీర్మానాలు కూడా కౌన్సిల్ తీర్మానాలతో సమానంగా చట్ట బద్ధత కలిగిఉంటాయి. కనుక ఏవిధమైన చట్ట పరమైన అతిక్రమణ లేదు. మరియు జి. ఓ . యం. యస్.నెం.198 నందు తుది నోటిఫికేషన్ యిచ్చుటకు ముందుగా తుది నిర్ణయము కొరకు అభ్యంతరములన్నియూ కౌన్సిల్ వారి ముందుంచబడును. కావున వారి అభ్యంతరము సహేతుకముగా లేనందున తిరస్కరించవచ్చును.

<u>కేటగిరి –4: డ్రైనేజి, మంచినీటి చార్జీలు పెంచుతూ జి.ఓ.196, 197 జారీచేసారు.చెత్త సేకరణకు యూజర్చార్జీలు వసూలు చేయటానికి క్రొత్తగా Sec.491(A) చేర్చారు.ఆస్తిపన్నును పెంచటంతో పాటు పౌరసేవలకు అయ్యేఖర్చును ప్రజల నుండి రాబట్టడం, పౌరసేవలను వ్యాపారీకరణ చేయటమే అవుతుంది.ఆస్థిపన్నులోనే కన్సర్వేన్సి, మంచినీరు, లైటింగ్, డ్రైనేజి పన్నులు కలసి వున్నాయి.కనుక ప్రతిసేవకు విడిగా పన్ను వసూలు చేయడం న్యాయబద్ధం కాదు. 04-06-2021 తేదిన విడుదల చేసిన ఆస్తిపన్ను ముసాయిదా నోటిఫికేషన్ పై అభ్యంతరం తెలియ చేస్తూ, చట్ట సవరణలను 196, 197, 198 జి.ఓ లను రద్దు పరచాలని కోరియున్నారు.</u>

1	శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి, 23వ డివిజన్ కార్పోరేటర్, శ్రీఏదుపాటి రామయ్య, మాజీ కార్పోరేటర్ మరియు ఇతరులు.	Drainage, మంచినీటి చార్జీలు పెంచుతూ జి.ఓ.196, 197 జారీచేసారు. చెత్త సేకరణకు యూజర్ చార్జీలు వసూలు	పన్ను మరియు చార్జీ అను అంశాలకు వేరువేరు నిర్వచనం కలదు. ఏదైనా నిర్దిష్టమైన సేవను అందించేయెడల, అట్టి సేవలకు

		చేయటానికి క్రొత్తగా Sec.491(A) చేర్చారు. ఆస్తిపన్నును పెంచటంతో పాటు పౌరసేవలకు అయ్యే ఖర్చును ప్రజల నుండి రాబట్టడం, పౌరసేవలను వ్యాపారీకరణ చేయటమే అవుతుంది. ఆస్థిపన్నులోనే కన్సర్వేన్సి, మంచినీరు, లైటింగ్, డ్రైనేజి పన్నులు కలసి వున్నాయి. కనుక ప్రతిసేవకు విడిగా పన్ను వసూలు చేయడం న్యాయబద్ధం కాదు.	అయ్యే ఖర్చును చార్జిల ద్వారా వసూలు చేసుకొనవచ్చును. కానీ పన్ను చెల్లింపు అంశాలపై ఏవిధమైనటువంటి సేవా హక్కులు ఏర్పడవు. ప్రస్తుత ఆస్తిపన్నులో నీటి, డ్రైనేజి, కన్సర్వేన్సి, లైటింగులకు పన్ను మాత్రమే వసూలు చేయుట జరుగుచున్నది. ఈ పన్ను ద్వారా ఏ వ్యక్తికీ వ్యక్తి గతంగా నిర్దిష్ట సేవల కల్పన జరగదు. కానీ, నీటి చార్జీలు, డ్రైనేజి యూజర్చార్జీల ద్వారా ఆయా వ్యక్తులకు అట్టి నిర్దిష్ట సేవలు ఇవ్వబడతాయి. కనుక ఈ విధానాన్ని ద్వంద్వ పన్ను విధానంగా పరిగణించరాదు. కావున వారి అభ్యంతరములు సహేతుకముగా లేనందున వాటిని తిరస్కరించవచ్చును.

<u>**కేటగిరి –5: పాతపద్ధతి లోనే ఆస్తిపన్నును కొనసాగించండి మరియు క్యాపిటల్ వాల్యూకి పూర్తిగా వ్యతిరేకం. ఉపయోగ పద్ధతి ప్రకారం అద్దె విలువ మరియు రేటబుల్ విలువపై ఆధారపడిన ఆస్తి పన్నును అనుసరించవలసిందిగా కోరియున్నారు.**</u>

1	శ్రీ బబ్బూరి శ్రీరాం, విజయవాడ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ. మరియు శ్రీ కె.రామచంద్ర మరియు ఇతరులు	ఆస్థుల మూలధనవిలువలను నిర్ణయించడంలో రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ డిపార్టుమెంటు వారి ముఖ్య ఉద్దేశము అట్టి ఆస్థుల క్రయ, విక్రయాల సమయంలో నిర్ణయించబడే విలువపై వచ్చు స్టాంపు డ్యూటీ ఆదాయము పెంచుకొనుట. ఇది కేవలము ఒక పర్యాయానికి పరిమితము. ఈ భారాన్ని ఆస్థి కొనుగోలు దారుడు ఒక్కసారి మాత్రమే భరించడం జరుగుతుంది. కానీ అట్టి ఆస్థి కొనుగోలుదారుడు వినియోగ ఆధారితఆధారంగా పన్ను	రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారు అన్ని విషయాలను పరిగణలోనికి తీసుకొనిన తదుపరి మాత్రమే ఆస్థుల మూలవిలువలను నిర్ణయిస్తారు. అది మార్కెట్లో వున్న విలువ కంటే సాదారణంగా తక్కువగానే వుండే అవకాశం వుంది. ఈమూల విలువ అనేది పన్ను విలువకు కేవలం ప్రాతిపదిక మాత్రమే ఆస్థిపై వచ్చే ఆదాయపు విలువల ఆధారంగా పన్ను విధించే విధానం లేదు. ఏవిధమైన అద్దె ఆదాయం లేనప్పటికీ అటువంటి భవనాలకు కూడా ఆస్థిపన్ను చెల్లించాల్సి వుంది. కనుక ఆస్థి పన్ను విధింపులో ఆదాయంతోసంబంధంలేదు. పాత

		చెల్లించటానికి బదులుగా విలువ ఆధారంగా నిరంతరం పన్ను చెల్లించవలసి వస్తుంది. కనుక ఈ పన్ను విధానం అసంబద్ధము. ఆస్తుల రిజిస్ట్రేషన్లు, పన్నుల చెల్లింపు ఈ రెండు విషయాలను క్యాపిటల్ వాల్యూతో ముడిపెట్టడం సమంజసం కాదు.మరియు జి.ఓ.నెం.198రద్దు పరచవలసినదిగా కోరియున్నారు.	విధానము కన్నా నూతన విధానములో మీ పన్ను మీరే సులభముగా లెక్కించుకొనవచ్చును. పేద ప్రజలకు కూడా రాయితీ కల్పించుట జరిగినది. కావున వీరి అభ్యర్ధన కన్నా మెరుగైన రాయితీలు ఉన్నందున సదరు అభ్యర్ధనను తిరస్కరించవచ్చును.
2	శ్రీ యు.ఆర్.పి.శ్రీనివాస్, అడ్వకేట్, గవర్నర్ పేట, విజయవాడ.	రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారిచే నిర్ణయించే క్యాపిటల్ వాల్యూ ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుకొనే ఉద్దేశ్యంతో ఎప్పటికప్పుడు కొనుగోళ్ళు అమ్మకాలు నియంత్రణలో నిర్ణయించే రేట్లు. కానీ ఇంటిపన్ను రేట్లను రిజిస్ట్రేషన్ వారి విలువ నిర్ణయంతో జత చేయుట వలన, ఏవిధమైన ఆదాయ అభివృద్ధి లేకున్నను పన్ను పెంపుదల జరిగి, అదికూడా అతి తక్కువ కాల వ్యవధిలోనే అనగా 1, 2 సంవత్సరముల కాలంలోనే పన్ను పెంపుదల జరిగి ప్రజలపై అత్యంత భారం పడుతుంది.	పన్ను పెంపుదలను 15% నియంత్రించటం మూలంగా ప్రస్తుత పన్ను పై 15% పెంపుదల మాత్రమే వుండును. ఈ పెంపుదల ప్రతి సంవత్సరము 15% చొప్పున మాత్రమే పెంచుతూ పూర్తి విలువను చేరువరకు అమలు చేయబడును.
3	భారతీయ కమ్యూనిస్ట్ పార్టీ(మార్కిస్ట్), శ్రీ బోయి సత్యబాబు, 50 వ డివిజన్ కార్పోరేటర్ మరియు పౌర సంక్షేమ సంఘం.	ఆస్తి విలువ ఆధారంగా ఇంటిపన్నులు విధించే విధానం వలన ప్రతి సంవత్సరము భూమి విలువల ఆధారంగా ఇంటి పన్నులు ప్రతి సంవత్సరము పెరుగుతాయి. కనుక ఆస్తి విలువ ఆధారంగా పన్ను వేసే చట్ట సవరణ	2001 నుండి యిప్పటివరకు నివాస భవనములకు మరియు 2007 నుండి నివాసేతర భవనములకు పన్నులు ఏమియూ పెరిగి యుండలేదు. కానీ Sec. 225 (4) (ii) ప్రకారము 5 సంవత్సరములకు ఒకసారి ఆస్థిపన్ను సవరించవలసియున్నది. అట్లు

		నోటిఫికేషన్ రద్దు చేయవలసినదిగా కోరియున్నారు. మరియు కౌన్సిల్ సమావేశం జరపాలని విజ్ఞప్తి చేసియున్నారు.	సవరించియున్నట్లయితే నివాస భవనాలకు 2006, 2011, 2016 మరియు 2021 సంవత్సరంలలో అనగా 4 సార్లు రివిజన్ చేసియుండవలసినది. అదే విధంగా నివాసేతర భవనాలకు కుడా 2012, 2017 సంవత్సరములలో ఆస్థి పన్ను సవరణ జరగవలసియున్నది. అట్టి సవరణ జరగనందున, 2001, 2007 సంవత్సరములలో జరిగిన సవరణల ఆధారముగా నిర్ణయించబడిన పన్నులో ప్రస్తుతము ప్రతిపాదించబడిన పన్ను పెంపుదలను పోల్చడం సరికాదు.
4	శ్రీ కె.రామ చంద్ర, డోర్ నెం.11-25-376, మెయిన్ రోడ్డు, విజయవాడ-1.,విజయవాడ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్స్, తెలుగు ఫిలిమ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్	క్యాపిటల్ వాల్యూకు ఇంటిపన్నుకు సంబంధంలేదు. క్యాపిటల్ వాల్యూ ఆస్థి లావాదేవీలకు మాత్రమే వర్తిస్తుంది. నిరంతరం చెల్లించే పన్నుకు కాదు ఇది న్యాయ సూత్రాలకు విరుద్ధం.	ఆయా ఆస్థులు / భూముల యొక్క వైశాల్యము, విస్తీర్ణం వాటి క్యాపిటల్ వాల్యూ పై ప్రభావితం అవుతాయి. భవన విస్తీర్ణము పన్ను విధింపులకు ప్రాతిపదికన కనుక క్యాపిటల్ వాల్యూకు ఇంటిపన్నులకు సంబంధం లేదనడం అసంబద్దము. కావున వారి అభ్యంతరము సహేతుకముగా లేనందున తిరస్కరించవచ్చును.

కేటగిరి-6: కరోనా విపత్కర పరిస్థితుల దృష్ట్యా ఆర్థిక పరిస్థితి సరిగా లేనందునఅసలు పన్నులు పెంచవద్దు అని కోరుచున్నాను.ఇంటిపన్ను పెంపుదల జి.ఓ.198ను రద్దుచేయవలసినదిగా కోరుచూ, అద్దెవిలువప్రా తిపదికన పన్నులువిధించవలసినదిగా కోరుచున్నాను.

1	శ్రీ కె.రామ చంద్ర, డోర్ నెం.11-25-376, మెయిన్ రోడ్డు, విజయవాడ-1 మరియు యితరులు.	కరోనా కారణంగా ఆర్థిక వ్యవస్థ చిన్నా భిన్నం అయి ఉపాది దెబ్బతింది. ఇప్పటికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.15,000/- లోపు వున్న ఆస్తిపన్ను పూర్తిగా రద్దు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చియున్నారు. అదేవిధంగా మన రాష్ట్రంలో కూడా రాయితీలు ఇవ్వాలి.	ఆస్థిపన్నుల మినహాయింపు అనేది ప్రస్తుత నోటిఫికేషన్ పరిదిలోనిది కాదు. మరియు సదరు అంశము ప్రభుత్వము వారి పరిదిలోనిది. కనుక సదరు అభ్యర్దనను తిరస్కరించ వచ్చును.

కేటగిరి –7: విద్యాసంస్థలను మరియు కళాశాలలను, నాన్ రెసిడెన్స్ కేటగిరి నుండితొలగించి వారికి తగిన కేటగిరి ఇవ్వవలసినదిగా కోరటమైనది.

1	శ్రీ టి.శ్రీనివాసు, జనరల్ సెక్రటరీ, ది ప్రైవేటు యు.జి.& పి.జి. కాలేజీల మేనేజ్ మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్.,మరియు విజయవాడ చిల్డ్రన్స్ స్కూల్స్ మరియు ట్యుటోరియల్స్ అసోసియేషన్స్	ప్రైవేటు విద్యా సంస్థలను నివాసేతర భవనాల కేటగిరి క్రింద చేర్చటం మూలంగా, అధిక మొత్తంలో పన్ను విధించే అవకాశం ఉన్నందున మరియు సదరు విద్యాసంస్థలలో విద్యార్థులనుండి అదనంగా ఏవిధమైన ఫీజులు వసూలు చేసే అవకాశం లేనందున, విద్యాసంస్థలను ప్రత్యేక కేటగిరిగా ఏర్పాటు చేయవలసినదిగా కోరియున్నారు.	వార్షిక అద్దె విలువ ప్రాతిపదికన కూడా సదరు ప్రైవేటు విద్యాసంస్థల భవనములు నివాసేతర కేటగిరికి చెందియున్నవి. మరియు ప్రస్తుతము వున్న పన్నుపై 15% మించి పన్ను పెరగదు. కనుక అభ్యంతరము సహేతుకంగా లేనందున అభ్యంతరము తిరస్కరించడమైనది.

కేటగిరి–8: భవనపు నిర్మాణ వయస్సును పరిగణించకపోవడం వల్ల పాత భవనాలకు ఏవిధమైన ఆదాయంలేకున్ననుఇప్పుడు నిర్ణయించబోయే ఆస్తిపన్ను విలువ ఆధారంగా పన్ను చెల్లించడం చాలాకష్టం. 196,197& 198 జి.ఓరద్దు చేయుటకు.

1	శ్రీ బోండా ఉమా మహేశ్వర రావు, మాజీMLA, టి.డి.పి. సెంట్రల్ నియోజక వర్గం, విజయవాడ. మరియు శ్రీమతి బోండా సుజాత.	భవనపు నిర్మాణ వయస్సును పరిగణించకపోవడం వల్ల పాత భవనాలకు ఏవిధమైన ఆదాయంలేకున్నను ఇప్పుడు నిర్ణయించబోయే ఆస్తిపన్ను విలువ ఆధారంగా పన్ను చెల్లించడం చాలాకష్టం.	జి.ఓ.ఎం.ఎస్.నెం.198, ది.24-11-2020 లోని పేరా నెం.4 ప్రకారము, భవనము యొక్క వయస్సును పరిగణలోనికి తీసుకోను అవకాశము కల్పించబడినది. మరియు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారు క్యాపిటల్ వాల్యూ నిర్ణయించు సమయంలో సదరు అంశమును పరిగణన లోనికి తీసుకొనుచున్నారు.

కేటగిరి –9: ప్రస్తుత నోటిఫికేషన్ జి.ఓ.198లో పేర్కొన్న విధంగా పన్నును 15% విధిస్తూ మరియు 375చ.అ. లోపు వున్న ఇళ్ళకు రూ.50/- పన్ను విధించే అంశాలనునోటిఫికేషన్లో పొందు పరచలేదు.కనుక జారీ చేయబడిన నోటిఫికేషన్ జి.ఓ.నెం.198కువిరుద్ధంగా వున్నది. 04-06-2021 తేదిన విడుదల చేసిన ఆస్తిపన్ను ముసాయిదానోటిఫికేషన్ పై అభ్యంతరం తెలియ చేస్తూ, చట్ట సవరణలను 196, 197, 198 జి.ఓ లనురద్దు పరచాలని కోరియున్నారు.

1	శ్రీ కె.వీర రాజు, ప్రెసిడెంట్, దేవినగర్ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్, విజయవాడ మరియు ఇతర రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్స్	ప్రస్తుత నోటిఫికేషన్ జి.ఓ.198లో పేర్కొన్న విధంగా పన్నును 15% విధిస్తూ మరియు 375చ.అ. లోపు వున్న ఇళ్ళకు రూ.50/- పన్ను విధించే అంశాలను నోటిఫికేషన్లో పొందు పరచలేదు.కనుక జారీ చేయబడిన నోటిఫికేషన్ జి.ఓ.నెం.198కు విరుద్ధంగా వున్నది.	జి.ఓ.198 నందలి అంశాలు అమలు విధివిధానాలకు సంబంధించినది కనుక అందులోని అన్ని అంశాలను పేర్కొనకపోవడం, నోటిఫికేషన్ చెల్లుబాటుపై ప్రభావం చూపదు. సదరు ఉత్తర్వుల నందు పేద ప్రజలపై ఎటువంటి భారము పడకుండా 375 చ.అ. ల భవన విస్తీర్ణం కలిగి యజమాని నివాసం ఉన్న ఇండ్లకు మూల ధన విలువతో సంబంధం లేకుండా రూ.50/- నామ మాత్రపు పన్ను విధించబడును. కనుక వారి అభ్యంతరములు సహేతుకముగా లేనందున వాటిని తిరస్కరించవచ్చును.

Sec. 225 (4) (ii) ప్రకారము 5 సంవత్సరములకు ఒకసారి ఆస్థిపన్ను సవరించవలసియున్నది. కానీ, విజయవాడ నగరపాలక సంస్థలో నివాస భవనాలకు 2001 సంవత్సరంలో పన్నులు రివిజన్ జరిగింది. అదే విధంగా నివాసేతర భవనాలకు 2007వ సంవత్సరంలో పన్నుల రివిజన్ జరిగినది. మరియు 5 సంవత్సరములకు ఒక పర్యాయము సవరించియున్నట్లయితే నివాసభవనాలకు 2006, 2011, 2016 మరియు 2021 సంవత్సరంలలో అనగా 4 సార్లు రివిజన్ చేయవలసియున్నది. అదేవిధంగా నివాసేతర భవనాలకు కుడా 2012, 2017 సంవత్సరములలో ఆస్థిపన్ను సవరణ జరగవలసియున్నది. అట్టి సవరణ జరగనందున, 2001, 2007 సంవత్సరములలో జరిగిన సవరణల ఆధారముగా నిర్ణయించబడిన పన్నునుప్రస్తుతము ప్రతిపాదించబడిన పన్ను పెంపుదలతో సరిపోల్చడం సరికాదు. పన్ను విధింపు విధానము సవరణ ప్రక్రియ మాత్రమే చేపట్టబడినది.

విజయవాడ నగరపాలక సంస్థకు వచ్చే ఆదాయవనరులలో ఆస్థిపన్ను అతి ముఖ్యమైనది. నగరంలో వివిధ మౌలిక సదుపాయాలు, నీటి సరఫరా, డ్రైనేజి మురుగు నీటి యాజమాన్యం, పార్కులు, గ్రీనరీ అభివృద్ధి, ప్రజారోగ్యం వగైరాలను ఈ ఆస్థిపన్ను వంటి ఆదాయం ద్వారానే నిర్వహించాల్సి వుంటుంది. 2001లో వున్న వివిధ ఉద్యోగుల జీత భత్యాలు, అభివృద్ధి పనుల వస్తు సామాగ్రి ధరలు ఇప్పటికే అనేక రెట్లు పెరిగిఉన్నందున, అట్టి సౌకర్యాల కల్పన అత్యంత క్లిష్టతరంగా మారింది. అట్టి పరిస్థితిలో పన్నుల సవరణ అనివార్యం. కనుక, పన్నుల రివిజనుకుప్రస్తుత ఆస్తిమూల విలువ ఆధారంగా పన్ను విధించటం మూలంగా, అన్ని ఆస్తులకు సమాంతరంగా పన్ను విధించే విధానం అమలు అవటంతో పన్ను విధింపు పారదర్శకతతో, శాస్త్రీయ బద్ధముగా ఏ విధమైన వివక్షతకు తావులేని విధంగా పన్ను మదింపు అవకాశం ఏర్పడుతుంది. కనుక, ప్రస్తుత

నోటిఫికేషన్ ప్రకారం పన్ను రేట్లను అమలు చేసే విషయంలో ప్రస్తుతం సమర్పించబడిన అభ్యంతరాలు/ సూచనలపై తగు నిర్ణయం చేయవలసినదిగా కోరుతూ ఆఫీసు వారి రిమార్కులను కౌన్సిల్ వారి ముందుంచుచూ, ఈ క్రింది విధముగా పన్ను శాతములను నిర్ణయిస్తూ, అట్టి పన్ను శాతము వర్తింప చేయటము వలన వచ్చు పన్ను మొత్తముపై 8% లైబ్రరీ సెస్ విధించుటకు ఆమోదము కోరుతూ వ్రాసిన ఆఫీసు సూచనను చదవడమైనది.

	ఇంటి పన్ను శాతము (సంవత్సరమునకు)		**ఖాళీ స్థలంపై పన్ను శాతం: 0.50% (సంవత్సరమునకు)**
	నివాస భవనములపై పన్ను శాతం: 0.15%	**నివాసేతర భవనములపై పన్ను శాతం: 0.30%**	
1. సాధారణ పన్ను శాతం	0.075%	0.15%	0.250%
2. నీటి పన్ను శాతం	0.006%	0.01%	0.080%
3. డ్రైనెజ్ పన్ను శాతం	0.027%	0.06%	0.080%
4. లైటింగ్ పన్ను శాతం	0.018%	0.03%	0.045%
5. కన్జర్వేన్సి పన్ను శాతం	0.024%	0.05%	0.045%
మొత్తం పన్ను శాతం	**0.15%**	**0.30%**	**0.50%**

(ఆర్.సి.ఎ1-120816/2020)

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ.

ది.28-07-2021 బుధవారం ఉదయం గం.10-30 ని.లకు జరిగిన

విజయవాడ నగరపాలక సంస్థ ప్రత్యేక సర్వ సభ్య సమావేశపు తీర్మానము

సభ్యుల హాజరు

1) **శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి,**
మేయరు మరియు సభాధ్యక్షులు.

2) **శ్రీమతి బెల్లం దుర్గ,**
డిప్యూటీ మేయరు.

3) శ్రీమతి ఉద్దంటి సునీత
4) శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి
5) కుమారి భీమిశెట్టి ప్రవళ్ళిక
6) శ్రీ జాస్తి సాంబశివ రావు
7) శ్రీ కలపాల అంబేద్కర్
8) శ్రీ వియ్యపు అమరనాథ్
9) శ్రీమతి మెరకనపల్లి మాధురి
10) శ్రీమతి చెన్నుపాటి కాంతిశ్రీ
11) శ్రీమతి దేవినేని అపర్ణ
12) కుమారి కేశినేని శ్వేతా చౌదరి
13) శ్రీ పొట్లూరి శివ సాయి ప్రసాద్
14) శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్
15) శ్రీ చింతల సాంబశివ రావు
16) శ్రీమతి ఉమ్మడిశెట్టి రాధిక
17) శ్రీ తంగిరాల రామిరెడ్డి
18) శ్రీ వెంకట సత్యనారాయణ
19) శ్రీమతి మొహమ్మద్ రెహనా నాహిద్
20) శ్రీ అడపా శేషగిరి
21) శ్రీమతి పుప్పాల నరసకుమారి
22) శ్రీ నెల్లిబండ్ల బాలాస్వామి
23) శ్రీమతి కుక్కల అనిత
24) శ్రీమతి బంకా శకుంతలా దేవి
25) శ్రీమతి వల్లభనేని రాజేశ్వరి
26) శ్రీమతి కొండాయగుంట మల్లీశ్వరి
27) శ్రీమతి వీరమాచనేని లలిత
28) శ్రీ కొంగితల లక్ష్మీపతి

29) శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానారెడ్డి
30) శ్రీమతి పెన్మత్స శిరీష
31) శ్రీ చెన్నగిరి రామమోహన రావు
32) శ్రీ వల్లూరి ఎన్.డి.ఎస్.ఎస్.మూర్తి
33) శ్రీమతి బండి శివ శక్తి నాగేంద్ర పుణ్యశీల
34) శ్రీమతి బలసాని మణిమ్మ
35) శ్రీ బాలి గోవిందు
36) శ్రీ మండేపూడి ఛటర్జీ
37) శ్రీ గుడివాడ నరేంద్ర రాఘవ
38) శ్రీ యరడ్ల ఆంజనేయ రెడ్డి
39) శ్రీ మొహమ్మద్ ఇర్ఫాన్
40) శ్రీమతి పడిగపాటి చైతన్యా రెడ్డి
41) శ్రీ బాపటి కోటిరెడ్డి
42) శ్రీమతి మైలవరపు రత్నకుమారి
43) కుమారి మైలవరపు మాధురీ లావణ్య
44) శ్రీమతి అత్తలూరి ఆదిలక్ష్మి
45) శ్రీ బుల్లా విజయకుమార్
46) శ్రీ బోయి సత్యబాబు
47) శ్రీ మరుపిళ్ళ రాజేష్
48) శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు
49) శ్రీ అబ్దుల్ అకీబ్ అర్షద్
50) శ్రీ యలకల చలపతి రావు
51) శ్రీమతి ఇసరపు దేవి
52) శ్రీమతి అవుతు శ్రీ శైలజ
53) శ్రీమతి మొహమ్మద్ షాహీనా సుల్తానా
54) శ్రీమతి కంచి దుర్గ
55) శ్రీమతి ఉమ్మడి రమాదేవి
56) శ్రీమతి అలంపూరు విజయలక్ష్మి
57) శ్రీమతి మోదుగుల తిరుపతమ్మ
58) శ్రీమతి యర్రగొర్ల తిరుపతమ్మ

ఎక్స్-అఫీషియో మెంబర్లు:

1) శ్రీ వెలంపల్లి శ్రీనివాస రావు,
విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు &
దేవాదాయ శాఖామాత్యులు.

2) శ్రీ మల్లాది విష్ణువర్ధన్,
విజయవాడ మధ్య నియోజకవర్గ శాసన సభ్యులు.

3) శ్రీమతి ఎమ్ డి. కరీమున్నీసా,శాసన మండలి సభ్యులు.

సభకు గౌరవ మేయరు శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి గారు అధ్యక్షత వహించినారు.

<u>తీర్మానము నెం.1/426:</u>

అంశము నందు తెలిపిన మూలధన ఆధారిత ఆస్థిపన్ను విధించు విధానముపై ప్రభుత్వ ఉత్తర్వులను, ప్రజల అభ్యంతరములపై ఆఫీసు వారి సూచనలను దృష్టిలో ఉంచుకొని స్థానిక స్వపరిపాలనా విధానమును ప్రజలకు ఉపయోగపడే విధముగా C.R.No.104, dt.03-02-2021 లో డ్రాఫ్టు నోటిఫికేషన్ లో ఆమోదించిన రేట్లను నివాస భవనములకు 0.15 పన్ను శాతమును ఆమోదించుటకు ప్రవేశపెట్టగా, ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరములు వ్యక్తము చేయగా వాటిపై సుదీర్ఘ చర్చల అనంతరం, ఎక్స్-అఫీషియో మెంబరు అయిన సెంట్రల్ ఎమ్.ఎల్.ఏ. శ్రీ మల్లాది విష్ణు గారు నివాస భవనములకు 0.15 పన్ను శాతము స్థానములో 0.13 శాతమును ప్రతిపాదించారు. ఈ సవరణను అనగా నివాస భవనములకు 0.13 శాతమును, ఎక్స్-అఫీషియో మెంబరు అయిన దేవాదాయ శాఖా మంత్రివర్యులు శ్రీ వెలంపల్లి శ్రీనివాస్ గారు మద్దత్తు తెలియజేసారు. ఇందుపై మెజారిటీ పాలకవర్గ సభ్యులు తమ ఆమోదము తెలియజేసారు.

మరియు

G.O.Ms.No.198, Rules-14(3) ప్రకారము 375 చదరపు అడుగుల లోపు యజమాని నివసించుచున్న భవనములకు వార్షిక ఆస్థిపన్నును పేద ప్రజలపై ఎటువంటి భారము పడకుండా నామమాత్రము రూ.50/-లుగా మెజారిటీ పాలకవర్గ సభ్యులు ఆమోదిస్తూ తీర్మానించడమైనది.

పై చర్చల అనంతరం మూలధన ఆధారిత ఆస్థిపన్ను విధించు విధానమును వ్యతిరేకిస్తూ 13 మంది తెలుగు దేశం పార్టీ వార్డు సభ్యులు, ఒక CPI (M) వార్డు సభ్యులు G.O.Ms.No.198 ను రద్దు పరచవలసినదిగా కోరుతూ యిచ్చిన డిసెంట్ నోటును రికార్డు చేయడమైనది.

<u>పట్టిక</u>

	ఇంటి పన్ను శాతము (సంవత్సరమునకు)		ఖాళీ స్థలంపై పన్ను 0.5 శాతము (సంవత్సరమునకు)
	నివాస భవనములపై పన్ను శాతం: 0.13%	నివాసేతర భవనములపై పన్ను శాతం: 0.30%	
1. సాధారణ పన్ను శాతం	0.065%	0.15%	0.250%
2. నీటి పన్ను శాతం	0.005%	0.01%	0.080%
3. డ్రైనేజీ పన్ను శాతం	0.023%	0.06%	0.080%
4. లైటింగ్ పన్ను శాతం	0.016%	0.03%	0.045%
5. కన్జర్వేన్సి పన్ను శాతం	0.021%	0.05%	0.045%
మొత్తం పన్ను శాతం	**0.13%**	**0.30%**	**0.50%**

ది.28-07-2021 న జరిగిన ప్రత్యేక కౌన్సిల్ సమావేశము నందు మూలధన ఆస్థిపన్ను విధించు విధానమున నివాస భవనములకు 0.13 శాతమును మరియు నివాసేతర భవనములకు 0.30 పన్ను శాతమును, అట్టి పన్ను శాతమును వర్తింప చేయటము వలన వచ్చు పన్ను మొత్తముపై లైబ్రరీ సెస్ 8 శాతముగా మరియు ఖాళీ స్థలములపై అపరాధ రుసుమును 0.25 శాతము గాను ది.01.04.2021 నుండి విజయవాడ నగరపాలక సంస్థలో అమలుపరచుటకు 47 మంది (3 ఎక్స్-అఫీషియో మెంబర్లతో కలిపి) పాలకవర్గ సభ్యులు ఆమోదిస్తూ పైన తెలుపబడిన పట్టికలో విధముగా సవరణను ప్రతిపాదిస్తూ తీర్మానించడమైనది.

గౌరవ మేయరు గారి ప్రకటనతో మధ్యాహ్నం గం.02.00 లకు సమావేశము ముగిసినది.

సం./- రాయన భాగ్యలక్ష్మి,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.